

# అంతరార్థం

'ముద్దంశెట్టి'

వేడి వేడిగా వున్న 'టీ' ని వూదుకుంటూ తాగుతున్నాడు కూర్మారావు.

"మీ అమ్మని యిక్కడికి తీసుకొచ్చీ మావాఁ...'' మెల్లగా అంది కూనమ్మ.

భార్య యిలా అనడం, ఒక్కసారి ఆశ్చర్యం కలిగించింది కూర్మారావుకి. ఆమెకేసి అదోలా చూశాడు. 'తాను కలగనడం లేదుకదా...?' అనుకున్నాడు క్షణంపాటు. కలకాదని, తాగుతున్న వేడి 'టీ' గుర్తు చేసింది.

కూర్మారావు అంతగా ఆశ్చర్యపోడానికి కారణం లేకపోలేదు. ఇప్పటికి అయిదేళ్లయ్యింది - తానీ వూరొచ్చి... తనకి పెళ్ళయి; ఒక్కరోజు కూడా అత్త విషయం కూనమ్మ ప్రస్తావించలేదు. సరిగదా, యెప్పుడైనా ఆమె ప్రస్తావన వస్తే ఛరున ఒంటికాలు మీద లేచేది. అటువంటి కూనమ్మ, అత్తని తీసుకురమ్మని చెప్తూ వుండటం, ఆశ్చర్యం కలిగించక మరేమవుతుంది?

"ఏటే కూనా, యియ్యాల అర్థాంతరంగా నీలో మారుపొచ్చీసిందేటి? ఆఁ...'' అన్నాడు సూటిగా ఆమె మొహంలోకి చూసి.

"నీకు యేలాకోలంగా వుంటాది గాని, నాను సెప్పినట్టు సెయ్యిమావాఁ! నానేం సెప్పినా, యేం సేసినా, దానికేదో అర్థముంటాది...'' కాస్తంత విసుగ్గా అంది కూనమ్మ.

కూర్మారావు, టీ తాగడం ముగించి, గ్లాసుని పెళ్ళాం చేతికందించాడు.

"అసలిసయం యేటో నాతో సెప్పకూడదేటి? ఇన్నిరోజులూ మా అమ్మ మీద లేని పేమ, యిప్పుడొచ్చీసినాదేటి?'' అన్నాడు.

కూనమ్మ, మొహం చిట్లించుకుంది. మొగుడెప్పుడూ యిలా నిలదీసి అడిగిన రోజు యింతవరకూ లేదు. ఈ రోజేంటి చెప్మ యిలా అడుగుతున్నాడు?... అని మనసులో అనుకుంది.

"అబ్బబ్బ! నీతో యిదే సిక్కు మావాఁ... అన్నింటికీ అరాలు తీస్తావు. నానేం సేసినా, మన మంచికి, మన పిల్లల మంచికే సేత్తాను కదా'' విసుగ్గా అంది.

"ఏటే ఆ మంచి నేను తెల్సుకోకూడదేటి?''

"మీ అమ్మ బాగా డబ్బు యెనకేసిందట! వడ్డీలకి అప్పులిచ్చిందట కూడా. ఆమెని మనం తీసుకొచ్చి కొద్దిరోజులాదరించినామనుకో. లోకమూ మెచ్చుకుంటుంది... మీ అమ్మ మురిసిపోద్ది. ఆమెని మెప్పించి, మనసు మార్చి, ఆమె దగ్గరున్న డబ్బు చేజిక్కించుకున్నామనుకో!... సక్కటి దుకాణం పెట్టుకోవచ్చు. దాంతో మనం పెద్దోలమైపోవచ్చు. మన అదురుష్టమే మారిపోద్ది'' అంటూ తన మనసులోని మాట చెప్పింది కూనమ్మ.

పెళ్ళాం ఆలోచన బాగా నచ్చింది కూర్మారావుకి..

"అదా సంగతి? నీ బుర్ర మా గొప్ప పదునైందే కూనమ్మా. సరే! ఎల్లి తీసుకొత్తాలే'' అన్నాడు.

కూనమ్మ, తృప్తిగా ముసి ముసిగా నవ్వుకుంది. ఆమె మెదడులో యేవేవో ఆలోచనలు అప్పుడే స్వైర విహారం చేస్తున్నయ్.

* * *

కూర్మారావు తల్లి, ఎరకమ్మ. ఎరకమ్మ మొగుడు చనిపోయేసరికి, కూర్మారావు వయస్సు సుమారు పదిహేనేళ్ళు. వాణ్ణి ఎరకమ్మ, ఆ యింటా, యీ యింట అంట్లు తోముకుని పెద్దవాణ్ణి చేసింది. ఆమె పన్జేస్తుండే ఓ ఇంటి యజమాని ధర్మమా అంటూ, కూర్మారావుకి పక్కవూరి ఫ్యాక్టరీలో ఓ చిన్న వుద్యోగం దొరికింది. ఉద్యోగం దొరగ్గానే, వాణ్ణో ఇంటివాణ్ణి చేసెయ్యాలనుకుంది, ఎరకమ్మ. ఆ మరుసటి సంవత్సరమే కొడుక్కి పెళ్ళి చేసింది.

కూనమ్మ సంసారానికి వచ్చిన తక్షణం ఆ ఇంటి వాతావరణమే మారిపోయింది. ఎరకమ్మని దూరంగానే వుంచింది. 'నా' అనే భావం, ఆమెలో బాగా జీర్ణించుకుపోయింది. ఫలితంగా, ఫ్యాక్టరీ వున్న వూళ్ళోనే కాపురం పెట్టింది. ఎరకమ్మ గురించి ఆమె ఆలోచించనే లేదు. ఆమె వున్నచోటనే వుండాలని తీర్మానించింది.

అనుకోని యీ పరిణామానికి, వీరకమ్మ విచారించలేదు. కొడుకూ, కోడలు సుఖంగా జీవితాన్ని నడపడమే ఆమె కాంక్షించింది.

వీరకమ్మ, యెప్పటిలానే అంట్లు తోముకుని, జీవితాన్ని గడుపుకొంటుంది. తనపొట్ట పోషించుకోవడం, ఆమె కెప్పుడూ సమస్య కాలేదు. అయితే యెటొచ్చీ కొడుకూ, కోడలూ తన కళ్ళ ముందు లేరనే బాధ మాత్రం ఆమెని అప్పుడప్పుడూ కలవర పరుస్తూ వుండేది

* * *

కొడుకు వచ్చి, తనతోపాటు వచ్చేయమని ఆహ్వానించడం, వీరకమ్మకి నిజంగా ఆశ్చర్యమే కలిగించింది. "ఇన్నాళ్ళూ లేనిది, హఠాత్తుగా కొడుకూ, కోడలులో యీ ఆప్యాయత యెలా పుట్టుకొచ్చింది" అన్నదే అర్థం కాని విషయమయ్యింది.

"మీరు కులాసాగా వుంటే, అంతేసాలురా అయ్యా! నా నక్కడికి రావాలేటి చెప్పు! ఇక్కడ నాకు బాగానే వుందిగా!" అంది, వీరకమ్మ.

"అదంతా నాకు తెలవదు. మీ కోడలు నన్ను తీసుకొచ్చేయమంది అంతే!" మారాం చేసినట్టుగ అన్నాడు, కూర్మారావు.

"దానికి నామీద అంత పేమ పుట్టేసిందేంటా?" అంది వీరకమ్మ, అదోలా కొడుకేసి చూస్తూ.

కూర్మారావు లోలోన గతుక్కుమన్నా, వెంటనే సరు కున్నాడు.


"అదేం మాటే అమ్మా? నువ్వంటే దానికి వల్లమాలిన అభిమానమేనే...ఏటొచ్చీ నాను సంపాదిత్తంది, అందరికీ సాల్దని, యిన్నాళ్ళూ పిల్లేదు మరింక నువ్వేమీ అడ్డు సెప్పకండా బైలుదేరుమీ..." అన్నాడు కూర్మారావు, యింక వాదోపవాదాలు అనవసర మన్నట్టు.

కొడుకు అంత దీర్గ చెపుతుంటే, తాను వెళ్ళకపోవడం, బాగుండదనిపించింది, వీరకమ్మకి తాను కొడుకు దగ్గరి కెళ్ళి పోతున్నట్టు అందరికీ చెప్పింది, యెంతో వుత్సాహంతో; వాళ్ళూ ఆనందించారు. కొడుకు దగ్గరికి తల్లి వెళ్ళిపోతూంటే, ఆనందించరూ మరి: అది తెగని బంధం!

కొడుకుతోపాటు బయలుదేరింది వీరకమ్మ.

* * *

కూనమ్మ అత్తని చూడంగానే పుట్టి


వివరాలకు : వాసవి సేల్సు కార్పొరేషన్, గుంతకల్–515801, ఫోన్ : 294




**దీర్ఘవ్యాధులకు ఉత్తమ వైద్యం**

దురభ్యాసములకు లోనై, దాంపత్యసౌఖ్యం పొందలేనివార్కి హెర్నియా, చర్మవ్యాధులకు పోష్టుద్వారా వరిబీజం(బుడ్డ) ఇస్నోఫీలియా ఉబ్బసం (దమ్ము) జీర్ణాశయ(గ్యాస్ట్రిక్) మూత్ర, స్త్రీల వ్యాధులకు ఆపరేషన్ లేకుండా చికిత్స చేయబడును. -రండి

**డా॥ దేవర**

3/1 బ్రాడీపేట, గుంటూరు. (A.P.)



స్థాపితం : 1965 . ఫోన్ : 61706

**శేఖర్ కాలేజి & స్కూల్,** మెయిన్ రోడ్డు, విజయవాడ-1.

L.K.G., U.K.G. & ప్రైమరి క్లాసులు (ఇంగ్లీషు & తెలుగు మీడియం)

ఇంటర్, 10వ తరగతి, మెట్రిక్, 7వ తరగతి

"క్రమశిక్షణకు ఉత్తమ ఫలితాలకు పేరుగాంచిన విద్యా సంస్థ"

డైరెక్టరు,


**A. S. MANI,** B.Sc., B.Ed., C.C.C.P. (O.U.)



**రు. 100/– ఆదా చేయండి**

30 రోజులు ఉచితంగా ట్రయల్


భారతదేశంలో మొదటిసారిగా


అత్యంతసుందరమైన ఆధునిక టు—ఇన్—వన్ బైవే 2బ్యాండుల ట్రాన్సిస్టరు, ప్రత్యేక లెడ్ అండ్ ఎ/సి. సాకెట్‌తో రూ. 250/— విలువగలది కేవలం రు. 150లకే అన్ని పన్నులతో సహా పొందవచ్చును. లైసెన్సు అవసరంలేదు. ప్రతి గ్రామానికి మరియు పట్టణానికి వి.పి.పి. ద్వారా పంపబడును. రెండేండ్ల గ్యారంటీ. నేడే మీ ఆర్డరు ఇంగ్లీషులో పంపండి.

**MAHARAJA ELECTRONICS (A.P.)**

D-49, Arjun Nagar SJ Enclave, New Delhi-29


# అంతరార్థం

పడుతూన్న ఆప్యాయతతో, ముందుకొచ్చి ఆహ్వానించింది. తన కోడలు బాగా మారి పోయిందనుకున్న ఎరకమ్మ తృప్తిగా నవ్వుకుంది.

"బాగున్నావే కూనా!" కుశల ప్రశ్న వేసింది ఎరకమ్మ.

"ఏదో యిట్లా వున్నాం అత్తమ్మా! నువ్వు మా దగ్గర లేకపోతే యేటోలా వుంటుంది. అందుకే మీ అబ్బాయికి సెప్పినాను, నిన్ను వెంటనే తీసుకొచ్చీమని .." అంటూ పీట తెచ్చివేసింది కూచోమన్నట్టు.

ఎరకమ్మ కూచుంది కూర్మారావు తల్లి పెట్టెని లోపల పెట్టేశాడు

"ఇడిగోనే నీ మనవడు..." అంటూ చాపమీదున్న కొడుకుని తెచ్చి, తల్లి కి అందించాడు కూర్మారావు.

ఎరకమ్మ వాత్సల్యపూరితంగా మనవణి యెత్తుకుని, ముద్దుల వర్షం కురిపించింది "ఒరే కూర్మం, నువ్వు తెచ్చి సూపించకపోయినా, యీణ్ణి సూడ్డానికి నానే వచ్చేసి నానా!" అంది నిష్ఠూరంగా

కూర్మారావు మరేం మాట్లాడలేదు. విజానికి - యేం చెప్పగలడు?

"లెగత్తమ్మా, అన్నం తిందువుగాని..." అంది కూనమ్మ

"తొందరేటి లేయే.. అందరం ఒక్కసారే తిందాం..." అనేసి, మనవణ్ణి ఆడిస్తూ కూచుంది ఎరకమ్మ.

కూర్మారావు వీధిలోకి వెళ్ళాడు

* * *

వారం రోజులు గడిచాయి

ఓరోజు రాత్రి భోజనాలయ్యాక ఎరకమ్మ, కూర్మారావు, కూనమ్మ బైట మంచం వేసుక్కూచున్నారు

వాతావరణం నిశ్శబ్దంగా వుంది

"సెప్పు మావా.." అంది కూనమ్మ

"నువ్వే సెప్పు..." కూర్మారావు అన్నాడు.

ఆ చెప్పదల్చుకున్నదేమిటో ఎరకమ్మకి అర్థం కాలేదు.


"ఏట్రా అది...?" కొడుక్కేసిచూస్తూ అడిగింది, ఎరకమ్మ.

మొగుడు సరిగ్గా చెప్పలేడని, తనే అందుకొంది కూనమ్మ.

"ఏంలేదత్తమ్మా! మరేటంటే, మీ

ఇంకా పొడుగు ఎదగండి
2"—8"

నూతన శాస్త్ర పద్ధతులలో వ్యాయామములతో ఎక్కువ పొడుగు కండి. ఆరోగ్యవంతులు అవండి. స్త్రీ, పురుషులకు ఎల్లరకు అనువైనది. దీని వంటి కోర్సు, లేక పుస్తకం మరొకటి ఇంతవరకూ లేదు. వివరములు హిందీలోగాని, తెలుగులోగాని ఉచితం.
**NEW C. T. HOSPITAL**
**806, Mukerjie Nagr, DELHI - 9.**





నూతన యవ్వనం పొందండి. సంతానవంతులు కండి! చర్మ వ్యాధులనుండి విముక్తులు కండి. హస్తప్రయోగమువలన కలుగు నరముల బలహీనత, శీఘ్రస్ఖలనము, అంగము చిన్నదగుట, అవసరకాలమందు అసంతృప్తి, సంతానము లేకపోవుట, సమస్త చర్మవ్యాధులకు అద్భుత చికిత్స. పోస్టుద్వారా చికిత్స కలదు ప్రతి ఆదివారము భీమవరం [illegible] నందు ఉ. 9 నుండి సా. 6-30 వరకు క్యాంపు కలదు.
**డా॥ డి. మార్కండేయులు**
ఆయుర్వేద ఫిజిషన్,
సెక్స్ అండ్ స్కిన్ స్పెషలిస్టు,
పోర్టురోడ్డు, గుడివాడ-521301,
ఫోన్స్: 522 & 540

# అంతరార్థం

అబ్బాయి యేదేనా దుకాణం పెడతానంటున్నాడు. తెచ్చుకున్న జీతపురాళ్ళు సాల్డంలేదు, రోజులు మండిపోతున్నాయిగదా! ఓ సిన్న 'టీ' దుకాణం పెట్టుకోవాలన్నా డబ్బుండాలి మువ్వో అయిదొందలు సాయం చేసినావంటే, కొన్నాళ్ళుపోయాక, యిచ్చేత్తాం" అసలు విషయం వెళ్లగక్కింది కూనమ్మ.

"ఔనమ్మా! నీ డబ్బు పువ్వుల్లో పెట్టి యిచ్చేత్తామే" భార్య మాటలకి తాళం వేశాడు కూర్మారావు.

వీరకమ్మ, విస్తుపోయింది. ఆ చీకట్లో ఆమె ముఖ కవళికలు యెవ్వరూ గమనించలేదుగాని, ఆ ముఖంలో రంగులు మారినయ్. తన దగ్గర డబ్బెక్కడిది? అసలు తన దగ్గర డబ్బుందని యెవరు చెప్పారు? ... అనుకుంది మనసులో. ఇప్పుడామెకి అర్థమయ్యింది, తనని తీసుకురావడానికి గల కారణం యేమిటో ... తనంటే యింత అభిమానాన్ని యెందుకు ఒలకబోస్తున్నారో ...నిజంగా ఆమెకెంతో బాధ కలిగింది.

"నా దగ్గర డబ్బుందని యెవరు సెప్పినారు కూనా? అదీ అయిదొందలా? అయిదు రూపాయిల్లేవు ..అయినా, నాకెట్టా వస్తుంది డబ్బు సెప్పు? పదిళ్లలో పని సేసుకుంటన్నా గాబట్టి, వస్తుండకండా గడిపేత్తన్నాను. కావాలంటే, నా పెట్టె సూసుకో" అంది వీరకమ్మ, కనుబొమ్మలు ముడుస్తూ.

కూనమ్మ మొహం యెర్రబడ్డం, వీరకమ్మగాని, కూర్మారావుగాని ఆ చీకట్లో చూళ్లేదు. "అందరూ చెప్పుంటే, ఔనేమో నన్కున్నా ... అయినా, నువ్వెందుకిత్తావులే మాకు..." అనుకుని చిరబురలాడుతూ లోపలికి వెళ్లిపోయింది కూనమ్మ.

కొంపేదో మునిగిపోయినట్టుగా, కంగారుగా పెళ్ళాం వెంట నడిచాడు కూర్మారావు.

ఆ రాత్రి, వీరకమ్మ ఆరుబైటే పడుకుంది. మనుషుల తత్వాలకి, డబ్బుకీ యెంత అవినాభావ సంబంధ ముందో అప్పుడర్థం చేసుకుందామె.

* * *

తెల్లవారింది.

వీరకమ్మని పురుగును చూసినట్టు చూడ్డం ప్రారంభించింది కూనమ్మ.

### ప్రతి జాతి

'అమీరువో
గరీబువో
నాక్కావల్సింది లాభం'
అనేవాడు దోపిడీ దారుడు.

'మిత్రుడవో
శత్రువువో
నిన్నాదుకోవటం నా ధర్మం'
అనేవాడు త్యాగధనుడు.

'లాభమూ వద్దు
త్యాగమూ వద్దు
నేను బాగుంటే నా కదే చాలు'
అనేవాడు స్వార్థపరుడు

— దొడ్లంకి వెంకటాప్ర

కూర్మారావు సంగతి చెప్పనవసరమే లేదు. పెళ్ళాం చేతిలో కీలుబొమ్మ. ఏం చెయ్యగలడు? ఇంక, ఇక్కడ ఒక్క క్షణం వుండ బుద్ధి పుట లేదు వీరకమ్మకి.

"ఒరయ్యా! నా వెళ్లిపోతా నా" అంది కొడుకుతో.

"మద్యాన్నం పన్నెండింటికి ఒస్సుంది ... ఎళ్లిపో" అన్నాడు కూర్మారావు. కూనమ్మ వుండమనేం చెప్పలేదు.

వీరకమ్మ, బరువుగా ఓ నిట్టూర్పు విడిచింది. తాను డబ్బు తీసుకురాకపోవడం మంచిదే అయ్యింది లేకుంటే, రెంటికీ చెడ్డ రేవడిలా తిరిగివెళ్ళాల్సి వచును .. తాను గుడిసె వేసుకున్న యింటావిడ చెప్పిందే నిజమయ్యింది.. అనుకుంది మనసులోనే.

"వస్తానా! కూనా ... వస్తానే ..." అని యిద్దరికీ చెప్పింది.

"ఎళ్లిరా .." అని కూర్మారావు అన్నాడు గాని, కూనమ్మ మౌనంగా వుండిపోయింది.

"చంటోడికి మంచి జబ్బా యేదన్నా తీసుకోరా" అంటూ బొడ్లోంచి సంచి తీసి, అందులోంచి అయిదు రూపాయలు తీసి కొడుకిచ్చింది.

ఆ మధ్యాహ్నం బస్సుకే వెళ్ళిపోయింది వీరకమ్మ. కొడుకు, కోడలు తన పట్ల చూపిన ప్రవర్తనకి ఆమె హృదయం గాయపడింది. అయినా, యేంచెయ్యగలదు? పలుగురికీ చెప్పుకోలేదు. మనసులోనే కుమిలిపడిందా తల్లి!